తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

గురువారం, నవంబర్ 27, 2025 | సంపుటి-1 సంచిక-344 పేజీలు- 11

The Largest Readers Local Digital Daily


## స్థానిక ఎన్నికలకు అంతా సిద్ధం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్
- జిల్లాలో మొదటి విడతలో 160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు
- ఎంపీడీఓ కార్యాలయాల్లో ఏర్పాట్ల పరిశీలన

5









# దౌల్తాబాద్‌లో నకిలీ బంగారం మాఫియా!?

## అధిక వడ్డీ దందాతో బాధితుల కన్నీరు

- పేదలకు నకిలీ బంగారం అమ్మకాలు ?
- అధికారుల నిర్లక్ష్యంతో పెరుగుతున్న మోసాలు
- పాన్ బ్రోకర్ల అక్రమార్జన
- తనిఖీలు చేపట్టని సంబంధిత శాఖలు
- లైసెన్సులు, రిజిస్ట్రేషన్ లేకుండా అక్రమ దందా
- అధిక వడ్డీలతో గుల్లవుతున్న కుటుంబాలు

3

హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో పాన్ బ్రోకర్ల అక్రమ రుణ వ్యాపారం, బదిలీల్లో జరుగుతున్న మోసాలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. అమాయక ప్రజల అవసరాలు ఆసరాగా చేసుకొని అధిక వడ్డీలకు రుణాలు ఇస్తూ వారిని నిలువెల్లా మోసం చేస్తున్నారు..వారి వద్ద కొనుగోలు చేసిన బంగారం నకిలీదా? అసలుదేనా ? అనే అనుమానం రాకుండా నిట్టనిలువునా నమ్మిస్తున్నారు. తీరా అవసరం ఏర్పడి వారి వద్దనే కొన్న బంగారాన్ని అమ్మడానికి వస్తే అది నకిలీ బంగారమని, తమవద్ద కొన్నట్టుగా రసీదు ఉందా అంటూ నిలదీస్తున్నారని పలువురు బాధితులు వాపోతున్నారు. ఒకవేళ వారి బంగారాన్ని కుదవ పెట్టడానికి వస్తే ఇందులో సగం మాత్రమే బంగారమని మాయమాటలు చెప్పి తక్కువ డబ్బులు ఇవ్వడం పరిపాటిగా మారింది. ఈ దందా కొనసాగిస్తున్న దుకాణదారులకు లైసెన్సులు లేకున్నా...రిజిస్ట్రేషన్ చేయకున్నా వారి అక్రమ దందాను మూడు పువ్వులు, ఆరు కాయలుగా నడిపిస్తూ లక్షలాది రూపాయలను అమాయక ప్రజల నుండి పిండుతున్నారు..ఇంత బహిరంగంగా అక్రమ దందా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు వారివైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు ఉన్నాయి.

- హత్నూర, (సిరిన్యూస్)



## విద్యార్థుల సంక్షేమం మా ప్రాధాన్యం

- ప్రభుత్వ హాస్టల్స్ అభివృద్ధికి కార్పొరేట్లు ముందుకు రావాలి
- విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరగాలి
- విద్యార్థుల కోసం నాణ్యమైన వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత
- కలెక్టర్ పి.ప్రావీణ్య
- విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్న కలెక్టర్

5




## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు

టిపోల్ వెబ్ సైట్ ద్వారా వచ్చే ఫిర్యాదులు పరిష్కరించాలి

- జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలి
- పోలింగ్ కేంద్రాల జాబితా, డిజిటల్ వివరాలను టి పోల్ లో నమోదు చేయాలి
- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని
- ఎన్నికల నియమ నిబంధనల పై అవగాహన ఉండాలి
- రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు పాటించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

2





# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు



### రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

**మెదక్ నవంబర్ 26 (సిరిన్యూస్) :** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పక్కడబంధి ఏర్పాట్లు చేయాలనీ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముది ని తెలిపారు. బుదవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలు, సూచలను జారీచెశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ మాట్లాడుతూ,రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, పోలింగశ, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు టిపోల్ వెబ్ సైట్ లో నవీకరించాలని తెలిపారు. టిపోల్ వెబ్ సైట్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు.పోలింగ్ క్రేంద్రాల జాబితా,డిజిటల్ వివరాలను టి పోల్ లో నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో లైట్, పవర్, ర్యాంప్, ఫర్నిచర్, భద్రతను చూసుకోవాలని, 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, డిస్ట్రిబ్యుషన్ కేంద్రాలు మండల కేంద్రాలో ఉండాలని, ఒట్ల లెక్కంపు కొరకు స్ట్రాంగ్ రూంలను 3 రోజుల ముందుగా సిద్ధం చేసుకోని ఏర్పాట్లను పర్యవేక్షించుకోవాలని సూచించారు.నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని. పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయకుండా సెక్షన్ 216 టిపిఆర్ చట్టం కఠినంగా ఆమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీల లో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు. వీసీ అనంతరం ఎన్నికల నిర్వహణ మీద సంబంధిత అధికారులతో *జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.... ఎన్నికల నిర్వహణ సాఫీ గా జరగలన్నారు. ప్రతీ ఒక్కరికి ఎన్నికల నియమ నిబంధనల పై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ నుండి కౌంటింగ్ వరకు జరిగే ప్రతీ ప్రక్రియ పైన సమగ్ర అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల నిర్వహణ లో విధులు నిర్వర్తించే ప్రతీ ఒక్క అధికారి తమ విధుల పట్ల జాగ్రత్త గా ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి జిల్లాలో పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు.. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలను తూచా తప్పకుండా అనుసరించాలన్నారు. ఈ వీసీలో జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, అడిషనల్ ఎస్పీ మహేందర్, డీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు





# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ నవంబర్ 26(సిరిన్యూస్) :**మెదక్ కలెక్టరేట్ లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.రాజ్యాంగ దినోత్సవం ప్రాధాన్యతను వివరించి అధికారులు,సిబ్బంది భారత రాజ్యాంగం పీఠికను వివరిస్తూ జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్య భావాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజాసేవలో నిబద్ధతతో ఉండాలని సూచించారు. కుల, మత, జాతీ, వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరునికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలు కూడా పౌరులు గుర్తెరిగి రాజ్యాంగం పరిరక్షణకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, కలెక్టరేట్ ఏ.వో యూనస్ , కలెక్టరేట్ పర్యవేక్షకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ ను ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి

### ఫౌండేషన్ వ్యవస్థాపకులు జోగయ్యను ప్రశంసించిన టీజీఐఐసీ చైర్మన్



**సదాశివపేట. నవంబర్ 26 (సిరి న్యూస్) :** సదాశివపేట మండల పరిధిలోని గొల్లెగూడెం గ్రామంలో బుధవారం సాయంత్రం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నాటికశాల జోగయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ నిర్మించాలనే ఆలోచన చాలా మంచిదని అమ్మ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం పేదవారిని ఆదుకోవడం, చదువుకోవాలని ఉన్నా కూడా వారి ఆర్థిక పరిస్థితుల వల్ల చదువుకోలేని వారికి ఫౌండేషన్ ద్వారా వారిని ఉన్నత స్థాయి చదువులను చదివిపించడమే వారి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాటికశాల జోగయ్యను నిర్మల జగ్గారెడ్డి ప్రశంసించడం జరిగింది. అనంతరం జోగయ్య మాట్లాడుతూ గ్రామంలో జన్మించిన ప్రతి ఆడశిశువుకు బాలింతలకు కిట్ తో పాటు రూ.3,000 ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ఉచిత ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు, విద్యార్థి,విద్యార్థినుల కోసం సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అమ్మ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గ్రామ అభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమం, ఆరోగ్యం, విద్య వంటి రంగాల్లో అమ్మ ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని జోగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# దౌల్తాబాద్‌లో నకిలీ బంగారం మాఫియా!?

## అధిక వడ్డీ దందాతో బాధితుల కన్నీరు

- పేదలకు నకిలీ బంగారం అమ్మకాలు ?
- అధికారుల నిర్లక్ష్యంతో పెరుగుతున్న మోసాలు
- పాన్ బ్రోకర్ల అక్రమార్జన
- తనిఖీలు చేపట్టని సంబంధిత శాఖలు
- లైసెన్సులు, రిజిస్ట్రేషన్ లేకుండా అక్రమ దందా
- అధిక వడ్డీలతో గుల్లవుతున్న కుటుంబాలు



**హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో పాన్ బ్రోకర్ల అక్రమ రుణ వ్యాపారం, బదిలీల్లో జరుగుతున్న మోసాలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. అమాయక ప్రజల అవసరాలు ఆసరాగా చేసుకొని అధిక వడ్డీలకు రుణాలు ఇస్తూ వారిని నిలువెల్లా మోసం చేస్తున్నారు..వారి వద్ద కొనుగోలు చేసిన బంగారం నకిలీదా? అసలుదేనా ? అనే అనుమానం రాకుండా నిట్టనిలువునా నమ్మిస్తున్నారు. తీరా అవసరం ఏర్పడి వారి వద్దనే కొన్న బంగారాన్ని అమ్మడానికి వస్తే అది నకిలీ బంగారమని, తమవద్ద కొన్నట్టుగా రసీదు ఉందా అంటూ నిలదీస్తున్నారని పలువురు బాధితులు వాపోతున్నారు. ఒకవేళ వారి బంగారాన్ని కుదవ పెట్టడానికి వస్తే ఇందులో సగం మాత్రమే బంగారమని మాయమాటలు చెప్పి తక్కువ డబ్బులు ఇవ్వడం పరిపాటిగా మారింది. ఈ దందా కొనసాగిస్తున్న దుకాణదారులకు లైసెన్సులు లేకున్నా...రిజిస్ట్రేషన్ చేయకున్నా వారి అక్రమ దందాను మూడు పువ్వులు, ఆరు కాయలుగా నడిపిస్తూ లక్షలాది రూపాయలను అమాయక ప్రజల నుండి పిండుతున్నారు..ఇంత బహిరంగంగా అక్రమ దందా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు వారివైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు ఉన్నాయి.**

**- హత్నూర, (సిరిన్యూస్)**

### నెలకు 5–6శాతం వరకు వడ్డీ

సాదారణంగా పాన్ దుకాణాలు వసూలు చేసే వడ్డీ 2-3 శాతం ఉండాలి. కానీ దౌల్తాబాద్ గ్రామంలో ఇది 4-6 శాతం వరకు పెరిగింది. అతి తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలు, దినసరి కార్మికులు, చిన్న వ్యాపారులు తక్షణ అవసరాలకు తీసుకునే రుణం వారు తీర్చలేనంతగా పెరిగి కుటుంబాలను అప్పు బానిసలుగా మార్చేస్తోంది. కొంతమంది బ్రోకర్లు వడ్డీపై వడ్డీ వేసి బాకీ మొత్తాన్ని రెట్టింపు చేస్తున్నారు. ప్రతి నెల చెల్లింపులు ఎక్కువ వడంతో మూలధనం తగ్గడం లేదు. ఎంత పనిచేసినా అప్పులు తీర్చలేకపోతున్నామని బాధిత కుటుంబాలు వాపోతున్నాయి.

### బంగారం తూకంలో గందరగోళం

బంగారం బదిలీలో జరుగుతున్న మోసం మరింత పెద్ద సమస్యగా మారింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం అసలు బంగారాన్ని తక్కువ క్యారెట్‌గా చూపించడం, 22 క్యారెట్ బంగారాన్ని 18 క్యారెట్‌గా దించేసి తక్కువ రుణం ఇవ్వడం, తూకం యంత్రాలను చుక్కలు చూపించేలా మార్చడం, బంగారం తిరిగి పొందడానికి వెళ్ళినప్పుడు నకిలీ బిళ్లలు పెట్టి ఇవ్వడంలాంటి చర్యలను కొందరు బ్రోకర్లు చేస్తున్నారనే ఆరోపణలు వినిపించాయి. అయితే రుణం తీసుకున్నందున వారి పేర్లను వెల్లడించడానికి పలువురు మహిళలు ముందుకు రావడం లేదు.

### లైసెన్సులు లేవు.. రిజిస్ట్రేషన్ లేదు...

ఈ అక్రమ రుణ వ్యాపారాలకు అవసరమైన గోల్డ్ పాన్ లైసెన్స్, మనీలాండరింగ్ రిజిస్ట్రేషన్, జీఎస్టీ నమోదు వంటి ఏ ఒక్కటీ లేకపోయినా గ్రామంలో బహిరంగంగానే అక్రమ దందా నడుస్తోంది. రెవెన్యూ, పోలీసు, లీగల్ మెట్రాలజీ విభాగాల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల ఈ దందా గ్రామాల్లో మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతోంది. అధికారులు ఒక్కసారి అక్రమ షాపులపై తనిఖీ చేస్తే చాలామంది బయటపడతారు. కానీ ఇప్పటివరకు ఎవరూ చర్యలు తీసుకోలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ దందా వల్ల మహిళలు, రైతులు అత్యధికంగా మోసపోతున్నారు. ఒక గ్రామంలో ఆర్థిక నష్టాలు ఎదుర్కొనే మొదటి వర్గం మహిళలే. చిన్నచిన్న బంగారు ఆభరణాలు పూచీకత్తుగా ఇచ్చి రుణం తీసుకున్న వారు తిరిగి తీసుకునేందుకు వెళ్లినప్పుడు నకిలీ వస్తువులు అందడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రైతులు పంటల పెట్టుబడుల కోసం తీసుకున్న రుణం అధిక వడ్డీతో భారంగా మారిపోతోంది. పంట దిగుబడి రాకపోతే పూర్తిగా అప్పుల బారిన పడుతున్నారు.

### కుటుంబాల్లో కలతలు...

రుణ ఒత్తిడి, వడ్డీ పెరుగుదల, బంగారం నష్టం కారణంగా అనేక కుటుంబాలు మానసిక ఒత్తిడికి గురవుతున్నాయి. కొంతమంది కుటుంబాలు ఆస్తులు అమ్ముకునే స్థితికి చేరుతున్నాయి. వడ్డీ కోసం పాన్ బ్రోకర్లు చేసే ఒత్తిడి, అవమానాలు, హెచ్చరికలు సామాజికంగా కూడా సమస్యలను పెంచుతున్నాయి. సంబంధిత అధికారులు ప్రత్యేక దాడులు, లైసెన్స్ తనిఖీలు, నకిలీ బంగారం యంత్ర పరీక్షలు చేయాల్సి ఉన్నా అక్రమార్కులు ఇచ్చే మామూళ్ళకు వారి విధులను మర్చిపోతున్నారని విమర్శిస్తున్నారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అధికారులు కఠిన చర్యలు తీసుకుంటేనే ఈ మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట పడుతుందని బాధితులు కోరుతున్నారు.

# పీఆర్సీని అమలు చేయాలి

- ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి
- పెండింగ్ బిల్లులు, డీఏలను విడుదల చేయాలి
- ఉద్యోగ విరమణ చేసిన టీచర్లకు,ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలి
- డైట్ లెక్చరర్,డిఇఓ పోస్టులను వెంటనే ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలి
- ఉద్యోగ ,ఉపాధ్యాయ కార్మికులకు హెల్త్ కార్డులను మంజూరు చేయాలి
- టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి. కొండల్ రెడ్డి




**మెదక్ ప్రతినిధి:నవంబర్ 26 (సిరి న్యూస్) :**రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న పిఆర్సిని వెంటనే అమలు చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి డిమాండ్ చేశారు.ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు.పెండింగ్ బిల్లులు, డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ చేసిన టీచర్లకు,ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు.బుధవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) మెదక్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కొంగోటి యాదగిరి అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా హాజరై కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్భాటంగా 33 జిల్లాలు ఏర్పాటు చేసీ ఎలాంటి విద్యాధికారి పోస్టులను మంజూరి చేయకుండా గత ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఈ ప్రభుత్వమైనా ప్రతీ జిల్లాకు జిల్లా విద్యాధికారి పోస్టును మంజూరి చేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన మండలంలో యం ఆర్ సి కార్యాలయ నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఎన్నికల ముందు ప్రభుత్వ హామీ మేరకు పి ఆర్ సి నీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. జేఏసీ తో కుదుర్చుకున్న ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని,ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య విధానాన్ని అందించే హెల్త్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతీ ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయున్నీ కేటాయించకుండా జిఓ 25 ప్రకారం సర్దుబాటు చేయడం సరి కాదన్నారు. వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో నూతన పాఠశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల పూర్తి అయినప్పటికీ ఇప్పటివరకు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది, ఏమాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని విమర్శించారు. ఆరంభ షూరత్వం, ప్రచార ఆర్భాటం తప్ప పాఠశాల విద్యాశాఖలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదన్నారు. ఉపాధ్యాయులుగా డిఈడి ,బిఈడి పూర్తి చేసి డీఎస్సీ , టిఆర్టి ల ద్వారా నియామకమై ఇరవై , ముప్పయి ఏళ్లు పూర్తయిన తర్వాత టెట్ రాయాలని నిబంధనలు విధించడం దుర్మార్గమని అన్నారు. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుక వచ్చి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని జేఏసీతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రతినెలా 700 కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లును చెల్లింపులు జరపాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన వారి బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్నటువంటి ఐదు విడుదల కరువు భత్యాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మేరకు విద్యారంగా ఉపాధ్యాయ సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించి ఖాళీగా ఉన్నటువంటి జిల్లా విద్యాధికారి పోస్టులను భర్తీ చేయాలని, డైట్ కళాశాలలో ఉన్నటువంటి ఖాళీలలో ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.గత 20 సంవత్సరాలుగా డైట్ల లో ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా ఉపాధ్యాయ విద్య పూర్తిగా నిర్వీర్యమైందని ఇప్పటికైనా డైట్ మరియు బిఈడి కాలేజీలో ఉన్న ఉపన్యాసకుల పోస్టులను వెంటనే ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను చిన్న, చిన్న పొరపాట్ల పేరిట సస్పెండ్ చేసి భయ భ్రాంతులకు గురి చేయడం సరి కాదని వారు అన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఉపాధ్యాయుల పై అనేక ఆంక్షలు విధించడం సరి కాదని వారు అన్నారు.ఈ సమావేశ ప్రారంభంలో ఎపిటీఎఫ్ పూర్వ కార్యదర్శి ఉపాధ్యాయ ఉద్యమ నేత నారాయణ మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాల మౌనం పాటించారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయ మాసపత్రిక మాజీ సంపాదకులు శశిధర్ రెడ్డి సీనియర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంగయ్య , హీరాలాల్, రాజేంద్ర ప్రసాద్, అల్వాల రమేష్,రజిత, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు గోపాల్, విఠల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దేవి సింగ్ తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు నూతన జిల్లా విద్యాధికారి విజయ గారికి ఉపాధ్యాయుల పలు సమస్యల పై ప్రాతినిధ్యం చేయడం జరిగింది.






# హనుమాన్ విగ్రహ పునః ప్రతిష్ఠోత్సవం

**ఉత్సవంలో పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

**సదాశివపేట.నవంబర్ 26 (సిరి న్యూస్) :** హనుమాన్ నగర్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించడం జరిగింది. మంగళవారం రాత్రి పాల్గొన్న టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తి మార్గం మనసుకు ప్రశాంతత ఇస్తుందన్నారు. బుధవారం నాడు ఎంపీ రఘునందన్ రావు శ్రీ వీరాంజనేయ స్వామి మందిర ప్రతిష్టప ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, పట్టణవాసులు, చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

# స్థానిక ఎన్నికలకు అంతా సిద్ధం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్
- జిల్లాలో మొదటి విడతలో160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు
- ఎంపీడీఓ కార్యాలయాల్లో ఏర్పాట్ల పరిశీలన




**టేక్మాల్ నవంబర్ 26 (సిరి న్యూస్) :**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పాపన్నపేట, టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. 27వ తేదీ ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామపంచాయతీ ప్రధాన కూడళ్లలో ప్రదర్శింపచేయాలని అన్నారు. అలాగే ఓటరు జాబితా కూడా ప్రదర్శింపజేయాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని ఈనెల 29వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. 30వ తేదీన నామినేషన్లు పరిశీలన, డిసెంబర్ 1వ తేదీన అప్పీళ్లు, 2వ తేదీన డిస్పోజల్, 3వ తేదీన ఉపసంహరణ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నామినేషన్లు స్వీకరణకు 147 మంది రిటర్నింగ్ అధికారులను నియమించామని తెలిపారు. ప్రతి రిటర్నింగ్ అధికారుల కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు సెట్లు నామినేషన్ సెట్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. నామినేషన్ లో ఖచ్చితంగా తేదీ, సమయం, క్రమ సంఖ్య నమోదు చేయాలని సూచించారు. నామినేషన్లలో అభ్యర్థి సంతకం, ధ్రువీకరణ ప్రతిపాదకుని సంతకం ఉండాలని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్ లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు. ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని ఆర్ఓ కార్యాల యాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో మొదటి రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తులసి రామ్, ఎంపీడీవో రియాజ్ దీన్, పంచాయతీ కార్యదర్శులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సంక్షేమం మా ప్రాధాన్యం

- ప్రభుత్వ హాస్టల్స్ అభివృద్ధికి కార్పొరేట్లు ముందుకు రావాలి
- విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరగాలి: కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 25 (సిరి న్యూస్):** జిల్లాలోని బీసీ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ హాస్టల్స్‌ను మరింత మెరుగుపర్చడంలో కార్పొరేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. సంగారెడ్డిలోని బీసీ అభివృద్ధి కార్యాలయం ఆధ్వర్యంలో సంగారెడ్డి బీసీ బాలుర వసతి గృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉపకరణాల పంపిణీకి కలెక్టర్ హాజరయ్యారు. సంగారెడ్డిలోని బాలుర హాస్టల్, హాస్టల్ గడ్డలోని బీసీ బాలికలకు కిర్బీ సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా ప్లేట్లు, గ్లాసులు, స్కూల్ బ్యాగులు, ట్రంక్ బాక్సులను కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి అందజేశారు. జిల్లాలోని 34 బీసీ హాస్టల్ విద్యార్థులకు కిర్బీ నిధులు రూ.29.89 లక్షల ద్వారా వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వసతి గృహాల విద్యార్థుల కోసం నాణ్యమైన వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. సంస్థలు బాధ్యతగా ముందుకు వస్తే విద్యార్థుల భవిష్యత్తు మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. విద్యార్థులు మంచి మార్కుల తో ఉత్తీర్ణులు కవాలనే కార్పొరేట్ సంస్థల సహకారంతో ఉపకరణాలు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ అల్పాహారం తీసుకున్నారు. బీసీ సంక్షేమాధికారి జగదీశ్ మాట్లా డుతూ.. విద్యార్థులకు కిర్బీ సంస్థ అందజేసిన ఉపకరణాలు విద్యా సౌకర్యాలకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.








# టైక్వాండో మార్షల్ ఆర్ట్స్

- **అందోల్ జోగిపేట విద్యార్థుల ప్రభంజనం**
- **ఇంటర్నేషనల్ ఛాంపియన్ వాసు అందోల్**

**అందోల్ నవంబర్ 26 (సిరి న్యూస్) :** ఫైటర్స్ 1 సీజన్ టెంపుల్ ఆఫ్ ఆర్ట్స్ , అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన హైపోలో ఛాంపియన్షిప్ లో అందోల్ జోగిపేట మున్సిపాలిటీ లో టైక్వాండో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇందులో భాగంగా తెలంగాణ టైక్వాండో రాష్ట్ర అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు టైక్వాండో ఫౌండర్ సతీష్ గౌడ్ మరియు రిటైర్డ్ సిఐ కృష్ణ గౌడ్ ఉమ్మడి జిల్లా టైక్వాండో సెక్రెటరీ శ్రీకాంత్ మరియు టైక్వాండో ఆఫ్ హేమంత్ సీనియర్ కోసి మరియు సీనియర్ కోచ్ ఇంటర్నేషనల్ ఛాంపియన్ వాసు గెలుపొందిన విద్యార్థులను మరియు విద్యార్థులను గెలుపు వెనక గెలుపు పొందే విద్యార్థులను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల గెలుపు వెనక కఠోర మంచి క్రీడా స్ఫూర్తి నైపుణ్యాన్ని అభ్యసించి ఒలంపిక్ అధ్యక్షులు సతీష్ గౌడ్ సిఐ కృష్ణ గౌడ్ శ్రీకాంత్ టైక్వాండో అకాడమీ కోర్సులు మాస్టర్ వాసు గారిని ఘనంగా అభినందించారు. కోచ్ వాసు నిరుపేద కుటుంబంలో పుట్టి చిన్ననాటి నుంచి మార్షల్ లాస్ట్ లో గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి ఇప్పుడు ఆందోల్, జోగిపేట ,సంగారెడ్డి ,నారాయణఖేడ్, మెదక్ , జహీరాబాద్,బ్రాంచ్ లు ఓపెన్ చేశారు. రెసిడెన్షియల్ స్కూల్స్ అందోల్ మరియు ఇస్నాపూర్ రెసిడెన్షియల్ విద్యార్థులు జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో పాల్గొన్నారు.. ఎన్నో పథకాలు సాధించారు. విద్యార్థులు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు కూడా సాధించారు, ఇప్పుడు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు ఇంకా ఉన్నత స్థాయిలో ఉండాలని వాసు మాస్టర్ కోరుకుంటున్నారు. 2% రిజర్వేషన్ టైక్వాండోలో ఎస్జిఎఫ్ లో రిజర్వేషన్ ఉందని కొనియాడారు, ఎప్పుడు నేర్చుకునే విద్యార్థులు మంచి క్రమ శిక్షణ మరియు కటోర శిక్షణ తీసుకుంటున్నారు వారిని మాస్టర్ వాసు అభినందించారు. 23 23 11 2025 హైదరాబాద్లో కొల్లూరులో జరిగినటువంటి ఫైటర్ వన్ సీజన్ 3 టైక్వాండో ఛాంపియన్షిప్ లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఉన్నత కనబడుతుంది . అందుకు మంచి కృషి పట్టుదల శిక్షణతో వాసవి తైక్వాండో కోసి మాస్టర్ పాత్ర ఎంతో కీలకమని విద్యార్థులు తల్లిదండ్రులు మరియు సీనియర్ కోర్సులు కొనియాడారు బెస్ట్ కోచ్ అవార్డు ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ గౌడ్ చరిత్ర మీదుగా రోహిణి అందుకున్నారు. క్రీడాకారులు మెడల్స్ క్రీడాకారులకు మెడల్స్ అందజేశారు. సిల్వర్ మెడల్ సిల్వర్ మెడల్ వెంకటేష్ సిల్వర్ మెడల్ భగవాన్ సిల్వర్ మెటల్ మణికంఠ సిల్వర్ మండల్ మేడం కీర్తి మేడం శ్రావణ్ కుమార్ వీరిని ఆందోళన జోగిపేట



సుశాంత్ మేడం వీరిని ఆందోళన జోగిపేట్ మున్సిపాలిటీ ఎన్టీఆర్ స్టేడియంలో పిడి శ్రీనివాస్ పిటి సిద్దు క్రికెట్ అకాడమీ వచ్చి శివ మరియు సీనియర్ క్రీడాకారులు వీరిని అభినందించారు.



# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- **కాజు గురుస్వామి కరకములచే అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలు, మహా పడిపూజ**

**పటాన్ చెరు (సిరిన్యూస్) :** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో రవీందర్ రెడ్డి కుమారుడు రుతికేష్ రెడ్డి కన్నె స్వామి స్వగృహంలో అయ్యప్ప మహా పడిపూజ బుధవారం కాజు గురుస్వామి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. పూజ ప్రాంగణంలో విఘ్నేశ్వరుడు, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వామిలప్రతిమలతో కేరళ శబరిమల ఆలయం మాదిరిగా బంగారు వర్ణంతో కూడిన 18 మెట్లును ఏర్పాటు చేసి పూలు, పండ్లతో అందంగా అలంకరించారు. అయ్యప్ప స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూలతో గులాబీ చామంతి, పూలతో అభిషేకాలు నిర్వహించారు. జిన్నారం లక్ష్మణ్ భజన మండలి భక్త బృందం అయ్యప్ప స్వామి



భక్తి పాటలతో అయ్యప్ప స్వాములను భక్తులను ఉత్తేజపరిచారు. అయ్యప్ప స్వామి కీర్తనలు భజనలతో ప్రాంగణమంతా అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది. పూజ అనంతరం అయ్యప్ప స్వాములకు భక్తులకు తీర్థ ప్రసాదాలు భిక్ష వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ రాకేష్ సన్నిధానం స్వాములు, శ్రీనివాస్ యాదవ్, రాజు, ప్రవీణ్, సోను, సంతోష్, రాజేష్, సాయి ఈశ్వర్, సందీప్, సాయి కిషోర్, సాయి కిరణ్, ధ్రువీక, పటాన్ చెరు నియోజకవర్గ అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# నిద్రపోతున్నరెవెన్యూ అధికారులు

**ఆందోల్ నవంబర్ 27(సిరిన్యూస్) :** ఆందోల్ మండల్ రెవెన్యూ కార్యాలయంలో ఆవరణలో కార్యాలయం ఏర్పాటు జరిగిన నుండి నేటి వరకు ఎమ్మార్వో ఎవరెవరు విధులు నిర్వహించారు సూచిక బోర్డు ఏమైంది. తీరా చూస్తే 2006 వరకు మాత్రమే ఎమ్మార్వో అధికారులు పనిచేసినట్లు ఒక సూచిక బోర్డు ఒక మూలనా దర్శనమిచ్చింది. 2006 నుండి ఇప్పటివరకు 19ఏండ్లు గడుస్తుంది . మరి అప్పటి నుండి ప్రస్తుతం వరకు ఇంతమంది ఎమ్మార్వో గా విధులు నిర్వహించారు అనేది అధికారుల పేర్లు ఏవి ఆ బోర్డు ఏది. ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్య వైఫల్యమే కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుందని కార్యాలయానికి వచ్చే బాధితులు చెబుతున్న పరిస్థితి ఇది. ఇప్పటికైనా నిద్ర మత్తు వదిలి అధికారులు యధావిధిగా అవన్నీ ఉన్న విధిగా ఉన్న ప్రమాణ స్వీకారం స్థానంలో ప్రతి ఒక్కరి పేరు ఉన్న సూచిక బోర్డును కార్యాలయంలో ఉంచాలని కార్యాలయానికి వచ్చే బాధితులు కోరుతున్నారు. ఎంతైనా జిల్లా కలెక్టర్ అమ్మ ఈ అధికారులపై చర్య తీసుకోవాలని రెవెన్యూ కార్యాలయంకు వచ్చిన ప్రజలు ధ్విమ వ్యక్తం చేస్తున్నారు.



# నిరంతరాయంగా అభివృద్ధి పనులు

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్**
- **నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**



**పటాన్ చెరు, నవంబర్ 26 (సిరి న్యూస్):** పటాన్ చెరు డివిజన్ పరిధి లో అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగుతాయని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం నాడు ఆయన ఎం ఎల్ ఏ గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి గోకుల్ నగర్ కాలనీలో జిహెచ్ఎంసి నిధులతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణ పనుల కొరకు బుధవారం నాడు కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు దేవయ్య యాదవ్, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ నాగరాజు యాదవ్, బిక్షపతి యాదవ్, మేకల వెంకటేశ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, కొండి మల్లేష్ యాదవ్, మెట్టు ఎల్లేష్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, దండు శ్రీకాంత్ యాదవ్, మెట్టు కళ్యాణ్ యాదవ్, మిట్ట సాయి యాదవ్, సాయి చరణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీతారామపురం కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. నాణ్యత లోపాలు లేకుండా రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి, కాలనీ వాసులకు అందుబాటులోకి తేవాలని కార్పొరేటర్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంగన్న, ఏ ఈ శివ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి




- సీపీఐ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు దశరథ్

**కొండాపూర్.. నవంబర్ 26(సిరి న్యూస్) :** రైతులకు కేంద్ర ప్రభుత్వం రాత పూర్వకంగా 2021 డిసెంబర్ 9న ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడింపు ద్వారా వచ్చిన మిగులను రైతులకు పంచాలని సిపిఐ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సిహెచ్.దశ రథ్ అన్నారు. బుధవారం కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరస నగా సంయుక్త కిసాన్ ఆధ్వర్యంలో కొండాపూర్ తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి కొండాపూర్ తహశీల్దార్ అశోక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సిహెచ్. దశరథ్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న 65 లక్షల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూ సేకరణ బాధితులందరికీ గ్రామీణ ప్రాంతాల్లో నాలుగు రెట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు రెట్ల పరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. సహజ వనరులపై గిరిజన హక్కులను కాపాడటానికి అటవీ హక్కుల చట్టం పెసా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. భూమి అడవి నీరు ఖనిజాలను కార్పోరేట్ల కట్టబెట్టొద్దని స్థానిక ప్రజల అభివృద్ధి కోసం మైనింగ్ నుండి 60% మిగులను స్థానిక సంస్థలకు కేటాయించాలన్నారు. జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని ఆధునికరించడానికి వ్యవసాయ ఆధారిత పారిశ్రామికీకరణను సాధించడానికి ప్రభుత్వం పెట్టుబడులను పెంచాలన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ పెత్తందారులకు ధారా దత్తం చేస్తుందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రైతులు సుక్కమ్మ, బాలరాజ్, బాబు, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వరునికి ప్రత్యేక పూజలు



**సదాశివపేట.నవంబర్ 26 (సిరి న్యూస్) :** బుధవారం రోజున శ్రీ సుబ్రహ్మణ్య షష్టి ని పురస్కరించుకొని ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో లోపలి కోట శ్రీ హనుమాన్ మందిరంలో కొలువుదీరిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి సామూహిక అభిషేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ప్రత్యేక పూజలు మాజీ కౌన్సిలర్ నాగరాజు గౌడ్, ప్రసాద్ గౌడ్ దంపతులు, పోల సతీష్ కుమార్ స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈవో శివ రుద్రప్ప,గాజుల అశోక్, పోల మనోహర్, గున్నాల శివ, పంతులు చంద్రశేఖర్, భజన పంతులు శ్రీనివాస్, శ్రీరామ్ శ్రీనివాస్, జయరాం, మనోహర్, పోల సంగమేశ్వర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శరవేగంగా అభివృద్ధి పనులు

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, నవంబర్,26, (సిరి న్యూస్) ;** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని కాలనీలలో శర వేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధి లోని గోకుల్ నగర్ కాలనీ లో 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు డివిజన్ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తూ నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నిర్దేశించిన గడుపు లోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, వెంకటేష్, మల్లేష్, సీనియర్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రాజ్యాంగం అమలు తీరుపై సమీక్ష జరగాలి

- నవ భారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు శ్రీధర్




**పటాన్ చెరు నవంబర్ 26 (సిరి న్యూస్)** :రాజ్యాంగ అమలు తీరుపై మరో సారి సమీక్షలు నిర్వహించాలని నవ భారత్ నిర్మాణ సంస్థ అధ్యక్షులు మెట్టు శ్రీధర్ అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పట్టణం లోని అంబేద్కర్ కూడలి వద్ద ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన తో పాటు ఎసి.ఆర్.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో నవ భారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోయిన దాని అమలు తీరుపై పూర్తిస్థాయి సమీక్ష జరగలేదని అభిప్రాయ పడ్డారు. పేద వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని రాజ్యంగం లోని ఆర్టికల్ 14 సమానత్వపు హక్కును కల్పిస్తున్నప్పటికీ ప్రజలు అనేక రకాల వివక్షలను ఎదుర్కొంటూ న్యాయాన్ని పొంద లేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 19 వాక్స్వాతంత్ర్య హక్కును కల్పించినా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రశ్నించిన ప్రజలపై ఉక్కుపాదం మోపు తున్నారని ఆర్టికల్ 21 జీవించే హక్కును కల్పిస్తూ బతకడానికి అనువైన వాతవరణాన్ని కల్పించవలసిన పూర్తిగా విఫలమైనాయన్నారు. కాలుష్య కారక కంపెనీ యజమాన్యాలు బరి తెగించి ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయని మెట్టు శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ హక్కులపై అవగాహన కలిగి ప్రజలు ప్రశ్నించి పేద వర్గాలకు న్యాయం జరిగినప్పుడే రాజ్యాంగ రచయిత బాబా సాహేబ్ అంబేద్కర్ కి నిజమైన నివాళులు లభిస్థాయని అన్నారు. అందు కోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ విజయ్, బైండ్ల కుమార్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ నోటిఫికేషన్ లను వ్యతిరేకిస్తూ బీమా ఉద్యోగుల నిరసన



**(సంగారెడ్డి, సిరి న్యూస్) :** కేంద్ర ప్రభుత్వము నాలుగు లేబర్ కోడ్ లను అను అమలు చేయడం కోసం జీ ఓ జారి చేయడాన్ని నిరసిస్తూ జీవిత బీమా ఉద్యోగులు బుధవారం నాడు నిరసన ప్రదర్శన చేపట్టారు. అఖిల భారత బీమా ఉద్యోగుల పిలుపు ప్రకారం ఈ కార్యక్రమం చేపట్టారు.సంగారెడ్డి ఎల్ ఐ సీ కార్యలయము లో బోజన విరామ సమయంలో నిరసన ప్రవర్తిన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కా॥సతిష్, కా॥ లక్ష్మయ్య, రాజం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్‌కు ఎమ్మెల్యే ఘననివాళి



**పటాన్ చెరు, నవంబర్ 26 (సిరి న్యూస్) :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పటాన్ చెరు పట్టణం లోని భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి శాసన సభ సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో ఆయన తో పాటు ఎం డీ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మాదిరి ప్రిథ్వీరాజ్ , కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.



# రాజ్యాంగ స్ఫూర్తిగా యువత అడుగులు వేయాలి

- ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల శేష

**టేక్మాల్ నవంబర్ 26: సిరి న్యూస్) :** భారత రాజ్యాంగ స్ఫూర్తి సాధన దిశగా యువత మనమంతా అడుగులు వేయాలని ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు శేష అన్నారు. 76వ భారత రాజ్యాంగ దినోత్సవ పురస్కరించుకొని ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఆదర్శ యువజన సంఘం సభ్యులు యువజన సంఘాల నాయకులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల శేష మాట్లాడుతూ. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి డాక్టర్. బీఆర్ అంబేద్కర్ గొప్ప రాజ్యాంగం అందించారని అన్నారు. ప్రస్తుతం మన రాజ్యాంగంలో 413 ఆర్టికల్స్,13 షెడ్యులు ఉన్నాయని అన్నారు. బ్రీటీష్ వారు 200 కు పైగా సంవత్సరాలు మనల్ని పాలించిన తరువాత మనకు స్వాతంత్ర్యం లభించిందని, మన రాజ్యాంగం రచించడానికి కమిటి ఎర్పాటు చేసి రెండు సంవత్సరాల పాటు చర్చించి 1949 నవంబర్ 26న తుది రాజ్యాంగం ఆమోదించబడిందని తెలిపారు. 2015 సంవత్సరం నుంచి రాజ్యాంగ దినోత్సవం జరుపుకొంటున్నామని, దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించేందుకు పలువురు విద్యావేత్తలు, న్యాయ నిపుణులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేశారని, రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని డ్రాఫ్ట్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగం రూపొందించని తెలిపారు. ఈకార్యక్రమంలో నవ్య భారతి యువజన సంఘం అధ్యక్షులు నాయికోటి భాస్కర్. ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షులు షేక్ మజార్, మాజీ ఎంపిటిసి కమ్మరి సిద్ధయ్య, మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, చింతా రవి, సాగర్, కిషోర్, రాజు, గోవింద చారి, సాయిబాబా అశోక్, యువజన సంఘాల నాయకులు నరేందర్,శ్రవణ్ రాజేష్, పవన్, దుర్గాప్రసాద్ దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు...



## మెదక్ ట్రాన్స్ కో డీఈగా రామేశ్వర స్వామి



**మెదక్ ప్రతినిధి:నవంబర్ 27(సిరి న్యూస్) :** మెదక్ ట్రాన్స్ కో నూతన డివిజనల్ ఇంజనీర్ (డిఈ) గా రామేమేశ్వర స్వామి బుధవారం బాధ్యతలు చేపట్టారు. సంగారెడ్డి టిఆర్ఈ ఏడిఈ గా విధులు నిర్వహిస్తూన్న రామేశ్వర స్వామి ప్రమోషన్ పై మెదక్ డివిజన్‌కు డిఈ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మెదక్ విద్యుత్ శాఖ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి నూతన డిఈ ని ఘనంగా అభినందనలు తెలిపారు. శాఖ అభివృద్ధికి అవసరమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

- విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



**నిజాంపేట, నవంబరు 26 (సిరి న్యూస్) :** విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించారని ప్రధానోపాధ్యాయులు పరశురాం తెలిపారు. నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, క్రమశిక్షణ, బాధ్యత నాయకత్వ లక్షణాలు నేర్పడానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయని సూచించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా డిఇఓ కే సహర్షిని, ఎంఈఓ బీ హార్దిక్, హెచ్‌ఎం ఎస్ సింధూర. చక్కగా వారి వారి విధులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గీత, సృజన తదితరులు ఉన్నారు

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




**అల్లాదుర్గం.. సిరి న్యూస్ (నవంబర్ 26) :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ రేణుక రెడ్డి రాజ్యాంగ పీఠిక పై ప్రమాణం చేయించారు. అలాగే తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మల్లయ్య సిబ్బందితో రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేయించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మత ,జాతి, వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం కల్పించడం భారత రాజ్యాంగ లక్ష్యమన్నారు. ఎన్నో సవరణలు జరుపుకున్నప్పటికీ పీటిక స్వరూపం మారలేదని, అంత ఉన్నతంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని వారు కొనియాడారు. ఎస్సై శంకర్, ఏఎస్ఐ గాలయ్య, సిబ్బంది ఉన్నారు.



నూతనంగా నియమితులైన చేగుంట మండల ఎఎంసి మార్కెట్ ఛైర్మెన్ తాడేం వెంకటరావు, తోగుట మండల ఎఎంసి మార్కెట్ ఛైర్మెన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) అలాగే ఉమ్మడి మండల డైరెక్టర్లను మర్యాదపూర్వకంగా సన్మానించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఈకార్యక్రమం నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అన్నం ఆంజనేయులు,స్టాలిన్ నర్సింలు, ఫకీర్ నాయక్,వినోద్,శ్రీధర్ రెడ్డి,రఫీక్, విజయపాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరీ శ్రీనివాస్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు నదీమ్, జేత్రం నాయక్,నర్సింహ రెడ్డి,శంకర్ నాయక్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు

**చేగుంట నవంబర్ 26,సిరి న్యూస్) :**

### ఫాయి కార్మికుడి కుటుంబానికి
## ఆర్థిక సాయం అందజేత



**చేగుంట నవంబర్ 26,సిరి న్యూస్) :** <చేగుంట మండలం పెద్దశివనూర్ గ్రామం లో ఆర్థిక ఇబ్బందులతో సఫాయి కార్మికుడు మృతి చెందడంతో సిఐటీయు జిల్లా నాయకులు అతని కుటుంబ సభ్యులను పరామర్శించిన సిఐటీయు నాయకులు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దశివనూర్ గ్రామనికి చెందిన తోటి కార్మికులు మాదారం ఎల్లం, అకాల మరణంతో అతని కుటుంబనికి,అండగా నిలిచి కిరాణా సామాన్లు, కొంత ఆర్థిక సాయం అందజేసినట్లు గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమం లోమండల ఉపాధ్యక్షులు బాల్రాజ్, ట్రెజరర్ రాజు కమిటీ మెంబర్ కుమార్,ఎల్లం,కృష్ణ,యాదగిరి,తదితరులు పాల్గొన్నారు..

## సొసైటీ సమావేశం జరపరా..!?



**నిజాంపేట, నవంబరు 26(సిరి న్యూస్) :** సహకార పరపతి సంఘంలో అర్ధ సంవత్సర సమావేశం ఏర్పాటు చేయడం లేదంటూ రైతులు బుధవారం రోజున ఫిర్యాదు చేశారు. అందువల్ల సహకార శాఖ చట్ట ప్రకారం పాలకవర్గంపై తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత ఇంచార్జీ జిల్లా అధికారి శంకర్ ను కోరారు. గత ఐదు సంవత్సరాలుగా ఒక్కసారి కూడా సాధారణ సర్వసభ్య సమావేశం లేకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని దీనివలన సొసైటీలో ఉన్న లావాదేవీలు రైతులకు తెలియటం లేదన్నారు. అదేవిధంగా తీసుకున్న రుణాలపై లావాదేవీలు లేక దీర్ఘకాలిక మొండి బకాయిగా పరిగణించారనీ, దీనివల్ల రైతులకు నష్టం వాటిల్లుతున్నది తెలిపారు. అదేవిధంగా రైతులకు తెలియకుండా రైతు ఖాతాలలో ఎక్కువ ఉన్నట్టుగా చూపించినందున రుణమాఫీ కాక ఎంతో మంది రైతుల నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి కార్యవర్గమును రద్దు చేసి రైతులకు న్యాయం చేకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ శనిగపల్లి రాజం, మాజీ సర్పంచ్ నారాయణ, మాజీ ఉప సర్పంచ్ గాండ్ల విట్టల్,సుధాకర్,శ్రీశైలం,బాగాగౌడ్,స్వామి ,ఎల్లం తదితరులు ఉన్నారు.

# 76వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



- ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఓయూ జేఏసీ మిద్దెల భాస్కర్

**ఆందోల్ నవంబర్ 26 (సిరిన్యూస్) :** జోగిపేట లో 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి 70 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జోగిపేటలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓయూ జేఏసీ పి హెచ్ డి స్కాలర్షిప్ మందార భాస్కర్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం గొప్పతనానికి కీర్తించాడు ఓటు అనే ఆయుధాన్ని పేదవాడికి, ధనవంతుడికి సమానమే అని కొనియాడారు. విద్య వైద్య రంగాలలో సమాన అవకాశాలు కల్పించడం మరియు కార్మికులకు పని గంటను కూడా రాజ్యాంగంలో పొందుపరిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మందార భాస్కర్, జిల్లా అధ్యక్షులు అందోల్ మల్లేశం, ఇంఫ్లూ విద్యార్థి భాను తేజ, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బహుజన ప్రసాద్, నియోజకవర్గం అధ్యక్షులు కరుణాకర్, జిల్లా నాయకుడు దిన బంధువు, మొగులయ్య, ఎంపిటిసి రాజు, దుర్గయ్య, పట్టణ అధ్యక్షులు పెండ గోపాల్, పద్మారావు, పోచయ్య, వేణుగోపాల్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# అనువర్తిత గణితంలో శ్రీనివాసరెడ్డికి పీహెచ్‌డీ



**పటాన్ చెరు, నవంబర్ 26, (సిరి న్యూస్) :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. న్యూటోనియన్ కాని ద్రవాలలో వేడి, ద్రవ్యరాశి బదిలీ ప్రవాహ సమస్యల సంఖ్యా విశ్లేషణపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.గోవర్ధన్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శ్రీనివాస రెడ్డి అధ్యయనం వివిధ ఇంజనీరింగ్, పారిశ్రామిక ప్రక్రియలలో ముఖ్యమైన అనువర్తనాలను కలిగి ఉన్న న్యూటోనియన్ కాని ద్రవాల సంక్లిష్ట ప్రవర్తనపై విలువైన అంతర్దృష్టులను అందిస్తుందన్నారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మైలురాయి అత్యాధునిక పరిశోధన, విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో గీతం యొక్క దృఢమైన నిబద్ధతను ప్రస్ఫుటిస్తోందన్నారు.

# రాజ్యాంగాన్ని ప్రతి భారతీయుడు గౌరవించాలి

- డీబీఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్
- 76వ రాజ్యాంగ పరిరక్షణ ప్రచార ఉద్యమం పౌరుల ప్రాథమిక విధి




**నిజాంపేట, నవంబరు 26 (సిరి న్యూస్) :** భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆధారమైన రాజ్యాంగాన్ని ప్రతి భారత పౌరుడు గౌరవించి పరిరక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు దుబాయ్ సంజీవ్ అన్నారు. ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26 న ఆమోదించబడిన సందర్భంగా బుధవారం రోజున నిజాంపేట మండల కేంద్రంతో పాటు కలవకుండా గ్రామంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగాన్ని అందించిన మహానుభావులను, ముఖ్యంగా రాజ్యాంగ నిర్మాతగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను గౌరవంతో స్పందించుకోవాలని, ఆయన నాయకత్వంలో రెండు సంవత్సరాల 11 నెలలు 18 రోజుల పాటు సాగిన కృషి ఫలితంగా సమగ్రమైన రాజ్యాంగం మన దేశానికి సిద్ధమైందన్నారు. అలాగే దేశ అభివృద్ధి కోసం చట్టాలను గౌరవించడం ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టడం రాజ్యాంగం విధులను ఆచరణలో పెట్టడం ప్రతి పౌరుడి ధర్మమన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కొమ్మట బాబు, సుధాకర్, లక్ష్మణ్, బాబు, చంద్రం, రాజు, సిద్ధరాములు, పోచయ్య, స్వామి, బాలరాజు తదితరులు ఉన్నారు.

# సాయిబన్ పేట సర్పంచ్ బరిలో ప్రియతమ రెడ్డి

- మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులు నాపై తప్పక ఉంటాయి
- ఆశీర్వదించండి అండగా ఉంటా.. గ్రామ అభివృద్ధికి తోడ్పడుతా



**అందోల్ నవంబర్ 26 (సిరిన్యూస్) :**<అందోల్ మండలం సాయిబాన్ పేట గ్రామంలో సర్పంచ్ రిజర్వేషన్ జనరల్ రావడంతో ఆశహవులు ఎక్కువగా కనబడుతున్నారు. కానీ అధికార పార్టీ ఎవరు అనేది ఆలోచనలో ఉన్నారు. అదే సమయంలో గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ ప్రజా నాయకుడు మంచి పేరున్న వ్యక్తి ప్రియతమ రెడ్డి సర్పంచి ఎన్నికల్లో బరిలో ఉంటానని ప్రజలు నన్ను ఆశీర్వదించి ఆదరిస్తారని ఒక దృఢమైన నమ్మకంతో మీ ముందుకు వస్తున్నానని ఆయన అన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ అండదండలు నాకు ఉంటాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ మన గ్రామానికి తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి కావాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు అన్నిటికీ ముందంజలో ఉంటానని ప్రజలందరికీ తెలియపరుస్తూ గ్రామానికి జనరల్ రావడంతో పోటీ చేస్తున్నానని ఆయన అన్నారు. నన్ను ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తానని మాజీ సర్పంచ్ ప్రీతం రెడ్డి అన్నారు.

# మన రాజ్యాంగం ప్రపంచానికె ఆదర్శం

- మెదక్ జిల్లా విద్యాధికారి విజయ



**చేగుంట నవంబర్ 26,సిరి న్యూస్) :** చేగుంట మండల కేంద్రంలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడైన చల్లా లక్ష్మణ్ రాజ్యాంగ పరిషత్ లోని సభ్యులందరి ఫోటోలను సేకరించి ఫోటో గ్యాలరీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా విద్యాధికారి కె.విజయ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాజ్యాంగం రచించినటువంటి సభ్యులందరి ఫోటోలు సేకరించి, ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో రాజ్యాంగం పట్ల అవగాహన కలుగుతుందని, రాజ్యాంగం ఆదర్శాలను పాటించాలని హక్కులతో పాటు, విధులను కూడ నిర్వహించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఏఎంఓ సుదర్శనమూర్తి, మండల విద్యాధికారి నీరజ, ఇన్చార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు రాజేశ్వర్, రఘుపతి, సుధాకర్ రెడ్డి, రాధ, సరస్వతి, రమా, రమాదేవి, శారద, రేఖ,రావుల వెంకటేష్,మనోహర్ రావు,



సురేందర్, శ్రీ వాణి , ఉమా, ఉమామహేశ్వరి, హిమవర్ష, సిఆర్పి రమేష్, సత్యనారాయణ ఇతర పాఠశాలలో ఉపాధ్యాయులు ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఫ్లెక్సీల తొలగింపు

- అమల్లోకి ఎన్నికలకోడ్
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**నిజాంపేట, నవంబరు 26 (సిరి న్యూస్):** ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో నిజాంపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, పోస్టర్లు గొడలపై అతికించిన ప్రచార పత్రాలను ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సింలు ఆధ్వర్యంలో సిబ్బందితో కలసి బుధవారం రోజున తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలపై కోడ్ అమల్లోకి రావడంతో ఫ్లెక్సీలు, పోస్టర్లను తొలగించడం జరిగిందని, ఎవరైనా ఎన్నికల నిబంధనను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వీరనారి అంక్షా రెడ్డి

- ఒక మహిళా శక్తిగా అంక్షా రెడ్డి
- వెల్లివిరిసిన అభినందనలు



**చేగుంట నవంబర్ 26, సిరి న్యూస్) :** చేగుంట మండలం చందాయిపెట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ నేడు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమితులైన ఆంక్షా రెడ్డి ని మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా భాగ్యరాజ్ మాట్లాడుతూ... మహిళల నాయకత్వానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యమిస్తుందని, ఆ దిశగా అంక్షా రెడ్డి వంటి ధైర్యవంతమైన నాయకులు పార్టీకి బలం చేకూరుస్తారని పేర్కొన్నారు.మహిళా సాధికారతకు అంక్షా రెడ్డి పోషిస్తున్న పాత్ర ఆదర్శప్రాయమని, ఆమె కొత్త పదవిలో ప్రజలకు మరింత చేరువవుతూ సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, నాచారం దేవస్థానం చైర్మన్ రవీందర్ గుప్తా.బాలేష్ గుప్తా సి ఆర్ జానకిరాములు. ఆశాజ్యోతి మల్లేశం. సిద్ధి రాములు.లంబు వెంకటేష్.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



**తూప్రాన్ నవంబర్ 26 సిరి న్యూస్) :** తూప్రాన్ మండలంలోని ఇమామ్ పూర్ గ్రామంలో బుధవారం రోజు నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో భాగంగా ఉదయం ఇంటి లగ్నం గణపతి హోమం సత్యనారాయణ వ్రతం పూజా కార్యక్రమాలలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ మన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఉచిత పథకాలను ఒక్కొక్కటిగా అన్ని అమలు చేస్తున్నాడని ముఖ్యంగా మహిళలకు పెద్దపీట వేస్తున్నాడని ఉచిత బస్సు గృహజ్యోతి ఇందిరమ్మ ఇల్లు మహిళలకు పింఛన్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ చీరలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు ఉన్నాయని తెలిపారు స్థానిక ఎలక్షన్లలో ప్రజలే ఓట్లు వేసి సర్పంచ్ పదవులను కైవసం చేసుకుంటారని ఈ సందర్భంగా ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం




**తూప్రాన్ నవంబర్ 26 సిరి న్యూస్) :** తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో బుధవారం రోజు భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది సమక్షంలో రాజ్యాంగ విధానాన్ని చదివి వినిపించడం రాజ్యాంగ దినోత్సవాన్ని స్మరించుకోవడం జరిగింది తుప్రాన్ ఎస్ఐ 2 యాదగిరి మాట్లాడుతు భారత రాజ్యాంగం దేశ సమగ్రత ప్రజాస్వామ్యం సమానత్వం న్యాయం వంటి అనేక విలువలను కాపాడిన మహత్తర రాజ్యాంగమని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి రాజ్యాంగం పట్ల నిబద్ధతతో పనిచేయాలని రాబోయే తరాల వారికి రాజ్యాంగం పట్ల భారతదేశ విలువల పట్ల అవగాహన కల్పించాలని సిబ్బందితో అందరూ కలిసి భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రజలకు రాజ్యాంగం మార్గదర్శకంగా ఉండాలని దేశానికి ఆదర్శంగా అండగా తమ సేవలు అందిస్తామని ఎస్ఐ 2 యాదగిరి తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు



**చిలిపిచేడ్ నవంబర్ 26 (సిరి న్యూస్):** చిలిపిచేడ్ పోలీస్ స్టేషన్లో బుధవారం రోజు భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది సమక్షంలో రాజ్యాంగ విధానాన్ని చదివి వినిపించడం రాజ్యాంగ దినోత్సవాన్ని స్మరించుకోవడం జరిగింది. చిలిపచేడ్ ఎస్ఐ,నర్సింలు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం అందించిన ప్రజాస్వామ్యం విలువలు పౌర హక్కులు, బాధ్యతల ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంటూ అధికారులు, సిబ్బంది సంవిధాన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ రాజ్యాంగం దేశ అభివృద్ధికి ప్రజల శాంతి భద్రతలకు పునాది అని ప్రతి పోలీస్ సిబ్బంది రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడే విధంగా తమ విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ప్రజలు న్యాయం, భద్రత అందించడంలో రాజ్యాంగ బద్ధమైన నిబద్ధతను కలిగి ఉండాలని ఎస్ఐ రాబోయే తరాల వారికి రాజ్యాంగం పట్ల భారతదేశ విలువల పట్ల అవగాహన కల్పించాలన ఎస్ఐ పునరుద్ఘటించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం




**చేగుంట నవంబర్ 26 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణ కేంద్రంలో హమాలీ సంఘం భవనంలో బుధవారం నాడు ఉచిత మెగా వైద్య శిబిరం చేగుంట లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, వైద్య శిబిరానికి కటిక రాజేష్, లైన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ ఆకుల సుఖేందర్ ల సహకారంతో, లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ మంచి కట్ల శ్రీనివాస్ ప్రారంభించారు, ఈ శబిరానికి 183 మంది రోగులు (బాధితులు)రాగ అందులో 16 మంది వివిధ ఆపరేషన్ల కొరకై మల్లారెడ్డి హాస్పిటల్ కు తీసుకెళ్లడం జరుగుతుందని,ప్రో పవన్ కుమార్, సాయి తెలియజేశారు. రోగులకు 45 వేల రూపాయల ఉచిత మందులు, డాక్టర్ల సలహా మేరకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో జోన్ చైర్ పర్సన్ ఆకుల సుఖేందర్ , ప్రెసిడెంట్ శంభుని శ్రీను,సెక్రెటరీ నాగరాజు,ట్రెజరర్ నాగేశ్వర,పాస్ట్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## చిలిపిచేడ్ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఐ నర్సింలు




చిలిపిచేడ్ మండల కేంద్రంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్ఐ చిలిపిచేడ్ మండల కేంద్రంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్ ఐ నర్సింలు సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిలిపిచేడ్ ఎస్ఐ, నర్సింలు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన సోషల్ మీడియా, ఫోన్ కాల్స్, బ్యాంకింగ్ నుండి ఫోన్ కాల్ చేస్తే ఓటిపి ఎవ్వరికి చెప్పవద్దని ప్రజలకు మోసాల గురించి వివరించారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 కి ఫిర్యాదు చేయాలని పోలీస్ సిబ్బంది తెలియజేశారు. వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వకూడదని ఆయన కోరారు.

# తూప్రాన్ హైస్కూల్ లో మాక్ అసెంబ్లీ కార్యక్రమం




**తూప్రాన్ నవంబర్ 26 సిరి న్యూస్) :** తూప్రాన్ హై స్కూల్ లో బుధవారం రోజు మాక్ అసెంబ్లీ ప్రోగ్రాం నిర్వహించారు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మాక్ అసెంబ్లీ నిర్వహించిన ప్రధానోపాధ్యాయురాలు ఫ్లోరెన్స్ మాట్లాడుతూ విద్యార్థినిలకు భారత రాజ్యాంగం గురించి గొప్పతనం గురించి ఉపాధ్యాయురాలు విజయ కుమారి ఆధ్వర్యంలో తోటి ఉపాధ్యాయురాలు మాక్ అసెంబ్లీ చేపట్టారు విద్య క్రీడలు రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాల పట్ల తదితర అంశాలపై మాక్ అసెంబ్లీలో భారత రాజ్యాంగం భారతదేశ గౌరవ సాంప్రదాయాలను నేటి బాలలే రేపటి భారత పౌరులు అనే విధానం గురించి భారత రాజ్యాంగం భారత దేశ గౌరవం గొప్పతనం గురించి పాఠశాలలోని బాలికలకు మాక్ అసెంబ్లీ ప్రోగ్రాం ద్వారా తెలిపారు..




# అన్న మీ ఆశీర్వాదం కావాలి

- ముఖ్య నాయకుల చుట్టూ తిరుగుతున్న సర్పంచ్ అభ్యర్థులు

**వెల్దుర్తి నవంబర్ 26 (సిరి న్యూస్) :** గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రావటముతో, గ్రామ పరిపాలన చేసేందుకు ఇన్ని రోజులుగా ఎదురు చూస్తున్న నాయకులు సర్పంచిగా నేనంటే నేనంటూ ఇప్పటికే ప్రచారం చేసుకుంటున్నారు. ఆశావాహులు ఎవరిని మందలించిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగుతామని వార్డు సభ్యుడైతే నాకెందుకంటూ ఊసడించుకుంటున్నారు. ఆయా రాజకీయ పార్టీల అధినాయకులు బుజ్జగింపులు చేస్తూ ఒకరిని ఒప్పించి మరొకరిని అభ్యర్థిగా నిలిపేందుకు కసరత్తు చేస్తున్నారు వెల్దుర్తి ఉమ్మడి (మసాయ్ పేట్) మండలం లోని 36 పంచాయతీలు,ఉన్నాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్, పార్టీల నుంచి పోటీకి ఉవ్విల్లూరు తున్నారు. నాకు సర్పంచ్ పదవికి పోటీ చేసే అవకాశం ఇస్తే ఎంతైనా ఖర్చు చేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఒక్కో పంచాయతీలో ఒక్కో పార్టీ నుంచి ముగురు, లేదా నలుగురు, వ్యక్తులు పోటీపడుతున్నారు.కొన్ని గ్రామాల్లో అన్ని పార్టీల నాయకులు గ్రామస్తులు సమావేశాలే ఈసారి మన గ్రామానికి ఏ పార్టీ నుంచైనా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ అవకాశం ఇస్తే మిగతా సభ్యులు పోటీ నుంచి తప్పుకునే ఒప్పందాలు చేసుకుంటున్నారు. నోటిఫికేషన్ రావడంతో కొద్ది గా ఆశావాహుల్లో ఆందోళన పెరిగింది. పోటీ అభ్యర్థులు ఎక్కువ ఉన్నచోట ఈ ఒక్కసారి వార్డు సభ్యునిగా పోటీ చేయండంటూ బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నరు. సర్పంచ్ అభ్యర్థిగా పోటీకి నిర్ణయించుకున్న వారు ససేమిర అంటున్నారు. వార్డు సభ్యుడాగా . . పోటీ చేసి ఏమి చేయాలి గెలిచిన సమావేశాలకి పరిమితం కాదా అంటూ వాక్యానిస్తున్నారు. ఈసారి కూడా ఉపసర్పంచ్ పదవికి కూడా చెక్ పవర్ జాయింట్ గా పెట్టడంతో పదవిపై మక్కువ చూపుతూ కొందరు వార్డు సభ్యులకు కూడా సై అంటున్నారు. అది కూడా తనకు ఉపసర్పంచ్ పదవి ఇస్తేనే పోటీలో ఉంటానని మొగ్గు చూపుతున్నారు. ద్వితీయ స్థాయి నాయకత్వం వారంతా వార్డులో గెలిచి ఉపసర్పంచ్ పదవిని దక్కించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. వారంతా ఇప్పటినుంచి ఆయా వార్డుల్లో ఒకటికి రెండు మార్లు ఓటర్లను కలిసి మన వార్డులో నిలబడుతున్న అంటూ ఆప్యాయతను ప్రదర్శిస్తున్నారు. ఈ రెండు మండలాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలు ప్రకటించ గానే, అభ్యర్థుల ఎంపికై నాయకులు ఇప్పటి నుంచే కసరత్తు చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఒక అడుగు ముందు లోనే ఉందని చెప్పొచ్చు . నోటిఫికేషన్ రావడముతో అన్ని పార్టీ ల ముఖ్య నాయకులు సర్పంచ్ అభ్యర్థులను సిద్ధం చేస్తున్నారు.



# నూతన అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం





**నర్సాపూర్ నవంబర్ 26 (సిరి న్యూస్) :** నర్సాపూర్ అడవి ప్రాంతంలో జాతీయ రహదారి సమీపంలో ఆలయ కమిటీ నిర్వాహకులు నూతనంగా నిర్మించిన ఆది పరాశక్తి అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ఉదయం వేద మంత్రోత్సవాల తో పంచ లోహా అయ్యప్ప స్వామి విగ్రహం ప్రతిష్ఠాపన జరిగింది అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా శబరి గిరీశుడి దేవాదులతో జరిగింది అనంతరం వేద పండితులతో హోమములు జరిగాయి సాయంత్రం 6 గంటలకు అరుణ్ గురుస్వామి చేతుల మీదుగా ఆలయ ప్రారంభోత్సవం అయ్యప పాటలతో మహా పడి పూజ జరిగింది జడల రమేష్ భజన బృందంతో భజన కార్యక్రమం నిర్వహించారు నర్సాపూర్ పట్టణ ,పరిసరాల అయ్యప్ప భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాలు



**తూప్రాన్ నవంబర్ 26 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో బుధవారం రోజు భారత రాజ్యాంగ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్యాలయంలోని సిబ్బంది సమక్షంలో రాజ్యాంగ పీఠికను గౌరవప్రదంగా చదివి వినిపించడం రాజ్యాంగ విలువలను మరొక్కసారి స్మరించుకోవడం జరిగింది తుప్రాన్ ఆర్ డి ఓ జయ చంద్రారెడ్డి మాట్లాడుతు భారత రాజ్యాంగం దేశ సమగ్రత ప్రజాస్వామ్యం సమానత్వం స్వాతంత్ర్యం న్యాయం వంటి మూల్యాలను కాపాడిన మహత్తర గ్రంథమని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి రాజ్యాంగం పట్ల నిబద్ధతతో పనిచేయాలని సూచించారు సిబ్బంది అందరూ కలిసి రాజ్యాంగ నిర్మాతల పట్ల నివాళులు అర్పించారు ప్రజలకు సేవ చేసేట ప్పుడు రాజ్యాంగ స్ఫూర్తి మార్గదర్శకంగా ఉండాలని దేశానికి ఆదర్శంగా నిలబడి ప్రజాసేవ అందించడమే తమ ధ్యేయమని ఆర్ డి ఓ జయ చంద్రారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు నర్సింలు నాగరాజు కార్యాలయ స్టాప్ పాల్గొన్నారు

# రోడ్డు భద్రత నియమంతో.. ప్రమాదాలు నివారణ

- సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన అవసరం
- సీఐ వెంకట రాజగౌడ్



**నిజాంపేట, నవంబరు 26 (సిరి న్యూస్) :** రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని సీఐ వెంకట రాజగౌడ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో బుధవారం రోజున స్థానిక ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలపై జరిగే విధానాన్ని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఆన్ లైన్ మోసాలు పెరిగాయని వాటి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే రహదారి ప్రమాదాలను నివారించడానికి తప్పకుండా నియమాలను పాటించాలని, వాహన దారులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం మత్తులో వాహనాలు అతివేగంగా నడపవద్దని, లైసెన్సు లేకుండా, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లితండులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నేడు స్థానిక సంస్థల పరిశీలకులు రాక



**మెదక్ ప్రతినిధి:నవంబర్ 25(సిరి న్యూస్) :** నేడు స్థానిక సంస్థల సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ మెదక్ జిల్లాలో వస్తున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ పరిశీలకులు జిల్లాలో స్థానిక సంస్థలు ఏర్పాట్లు, ఎన్నికల తీరును పరిశీలిస్తారని తెలిపారు.

# మెదక్ కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభం



**మెదక్ ప్రతినిధి:నవంబర్ 25(సిరి న్యూస్) :**(ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం మెదక్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను డిపిఆర్ఓ తో కలిసి జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, ప్రవీణ్, కార్యాలయ ఉద్యోగులు, ప్రవీణ్, ప్రసాద్ పాల్గొన్నారు.






మెదక్ జిల్లా, చేగుంట మండలం, భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా చేగుంట పట్టణ కేంద్రంలో డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి అంబేద్కర్ ఇంటర్నేషనల్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు బైరీ రాజు పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత బి.ఆర్అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఉపాధ్యక్షులు ఇమ్మానియేల్ కోఆర్డినేటర్ నరేష్, కమిటీ పెద్దలు సాయిబాబా, తల శ్రీను పాల్గొని నియామక పత్రాలు అందజేసి ప్రజలకు పండ్లు పంచారు . **చేగుంట నవంబర్ 25 సిరి న్యూస్) :**